ఆకురాలిపోయి తోట - దిశమొలతో వుంది. గాలి పాప్లార్ శిరస్సులని వంచేసింది. వాటి పాదాల కింద నుంచి గుడ్డపీలికల్లా ఆకుల్ని యేగురగొట్టేసింది. పొదరింటిదగ్గర కళ్లేసరికి బ్లాక్ తారన్ యేర్ వెనుక నుంచి యెవరో వచ్చి దారికి అడ్డంగా నిలచి వుండడం కనిపించింది.




రష్యన్ మూలం: మైఖేల్ షోలఖోవ్

తెలుగు అనువాదం: కీర్తి శేషులు డాక్టర్ వుప్పల లక్ష్మణరా

"నువ్వేనా, అన్నా!"

గొంతు గుర్తుతెచ్చుకుని, అది అలెక్సాండ్రే అని పోల్చుకుంది అన్నా. గూనివాడిలా వొంగి వొంగి నడచి చేతులు బారుగా చాచి ఆమె దగ్గర కొచ్చాడు.

"ఆరేళ్ళు మనం కలిసి జీవించాం అన్న సంగతి నువ్వు మరచి పోయినట్టుంది. సోల్జర్ పెళ్లాని కుండాల్సిన మాన మర్యాదలని శుభ్రంగా గాలికి విడిచిపెట్టేశావన్న మాట. ఛీ! భడవా!"

తను కాపురం చేసిన వెనుకటి రోజుల్లాగే, అలెక్సాండ్రే, తనని కింద పడతోసేసి, మేకులు తాపడం చేసిన సోల్జరు బూటు కాళ్లతో కుమ్మేస్తాడనే అనుకుంది అన్నా. కాని, అలెక్సాండ్రే, ఆ కంపు కొడుతూన్న రొంపిలోనే తటాలున మోకాళ్ల మీద పడి మెల్లిగా చేతులు చాచి, గాద్గదికంగా ప్రాధేయపడ్డాడు.

"అన్నా, నన్ను కనికరించు — నీ కోసం యెన్నో కష్టాలు పడ్డాను. చంటి పిల్లని చూసినట్టు నిన్ను చూశానా లేదా? మా అమ్మ నిన్ను మాటలు అంటూంటే అమ్మని — నన్ను కన్న తల్లిని — నేను నానా తిట్లూ తిట్టాను. అమ్మకి నామీద యెంత కోపం వచ్చిందో నీకు జ్ఞాపకం లేదా? మన ప్రేమ కూడా నువ్వు మర్చిపోయావా? పరదేశాల నుంచి యింటికి వస్తున్నంతకాలం నా మనస్సులో ఒక్కటే ఆలోచన. నిన్ను మళ్లీ యెప్పుడు కళ్లారా చూస్తానా అని... మరి ... నువ్వు... అయ్యో! అయ్యో!"

మోకాళ్ల మీద పడ్డవాడల్లా కష్టం మీద లేచి, నుంచి పొడగరేమో నిటారుగా నిలుచున్న అన్నా వంక మరి చూడకుండా, ఆ బ్లాక్‌తారన్ పొదలవైపు వెళ్లిపోయాడు. దారి మలుపుదగ్గర మాత్రం వెనక్కి తిరిగి గొంతుక చీల్చుకుని అరిచాడు.

"ఇదిగో! నామాటలు జ్ఞాపకం వుంచుకో! నీ రంకు మొగుణ్ణి వొదిలేసి, నాదగ్గరికి రాక పోయావా? నీ పని పట్టానన్న మాటే."

అన్నా, అలా చాలాసేపు నిలుచుండిపోయింది. భార్యగా తను ఆరేళ్లపాటు కాపురం చేసిన ఆ వ్యక్తి పట్ల జాలి అనే సర్పం ఆమె గుండెల్లో చోటు చేసుకుంది. ఇహ, ఆ క్షణం నుంచి మనశ్శాంతి అంటే యేమిటో ఆమె యెరుగదు. వెనుకటి రోజులు జ్ఞాపకం తెచ్చుకుని అస్మృతుల్లో మునిగి పోయింది, అన్నా— కాని మొగుడు తనని వచ్చినట్టు బాదడమూ, తన మనస్సు విరిగి పోవడమూ— ఆనాటి జ్ఞాపకాన్ని మాత్రం తన మనస్సులోకి చొరనివ్వకుండా, వెలుగున సంతోషాన్ని కలిపి చిలికిన దినాలనే జ్ఞాపకం తెచ్చుకుంది. దానితో ఆమె గుండె వెనుకటి ఆనందరశ్మితో నిండిపోయి, అలెక్సాండ్రే వైపు మొగ్గేసరికల్లా, ఆర్సెనేయ్ విగ్రహం పొగ మంచులో లీనమై పోయి అంతర్ధానమై పోయింది.

ఈ అన్నా తన వెనకటి అన్నా కాదనిపించింది; ఆర్సెనేయ్‌కి. అతనితో అంటీముట్టకుండా మసలడం, బుజాలు వేలేసుకుని ముందుకు పొడుచు కొస్తున్న పొట్టతో మౌనంగా ఈ గదిలోంచి ఆ గదిలోకి, ఆ గదిలోంచి యీగదిలోకి తిరుగులాడ్డం మొదలుపెట్టింది. తోటి ఆడవాళ్లతో తిరగడం మానేసింది. ఇహ, ఆమె కేసి ఆర్సెనీయ్ యెప్పుడు చూసినా సరే ఆమె కళ్లలో ద్వేషమూ దుఃఖమే అవుపడేది అతనికి.

* * *

# కాలమ్ వాటని కథ

## పరిష్కారం లేని సమస్య

ముగ్గురు పాతస్నేహితులు చాలాకాలానికి ఓ సాయంత్రం వేసవి విడిదిలో కలుసుకున్నారు. ముగ్గురూ మధ్యవయస్కులే. చాలా ఏళ్ళ తరువాత కలుసుకోవటంతో, వాళ్ళు కబుర్లలో పడి కష్టసుఖాలు చెప్పుకో సాగారు.

మొదటివాడు ''నాకు ఈ మధ్య కాస్త చెవుడు వస్తున్నట్టు అనుమానంగా వుంది. 'ఇయర్ ఎయిడ్' వాడదామండే నామోషీగా వుంటుంది. దానివల్ల చెప్పకుండానే, నాకు చెవుడు వున్నట్టు తెలిసిపోతుంది గదా!'' అన్నాడు, బాధగా.

అతని మాటలు విన్న రెండవ వాడు ''అలా అయితే పర్వాలేదు...కొంత నయమే! నాకు యీమధ్య చత్వారం వచ్చిపడింది! మొన్న మాకాలనీలో ఓయిల్లు మాయిల్లే అనుకుని, గడప మీద నిలబడి వున్న మనిషిని ''హలో డార్లింగ్!'' అంటూ బుగ్గమీద చిటికెవేశాను! తర్వాత తెలిసింది అది పెద్ద పొరపాటని... ఇక ఆగొడవ మాటల్లో చెప్పలేను!..."అన్నాడు, బాధగా.

ఇద్దరు మిత్రుల మాటవిన్న మూడవ వాడు కాస్సేపు నిట్టూర్చి ''మీసమస్యయితే- ఇయర్ ఎయిడ్ వాడి, కళ్లజోడు పెట్టుకుని సర్దుకోవచ్చు! నాకు మతిమరుపు వచ్చిందంటోంది మా ఆవిడ! కాని నాకు ఆవిడ చెప్పినంత మతిమరుపు లేదని నాదృఢ విశ్వాసం!'' అన్నాడు.

అతని మాటలు విన్న మిత్రులు ''నీకు మతిమరుపు వుందని-నువ్వూ! మతిమరుపు లేదని మీ ఆవిడా- ఎలా అనుకుంటున్నారు?'' అడిగారు, ఇద్దరు.''నాకు మా ఆవిడకూ ప్రణయకలహాలు వచ్చినపుడు నేనే క్షమాపణ చెప్పి ఆమెను ముద్దుపెట్టుకుంటాను! మొన్నొక రాత్రి క్షమాపణ చెప్పి ముద్దుపెట్టుకోబోతే- ఇందాకేగా మనిద్దరి మధ్యా సంధికుదిరిందని ముద్దాడారు! మీకు మతిమరుపు ఈ మధ్య ఎక్కువయ్యింది,' అంది'' అన్నాడు, మూడవ వాడు. మిత్రులిద్దరూ నోరుతెరిచారు.

-ఎం.డి.సౌజన్య

అవ్‌ద్యూవ్స్కీన్ లోయకి దగ్గరగా వున్న స్టెప్ మైదానం కళ్లంలో అర్ధరాత్రప్పుడు, సమిష్టి క్షేత్రానికి చెందిన మూడు గడ్డి వాములు తగలెడి పోయాయి. తొలి కోడికూతతో పరుగెత్తుకొచ్చారు, పక్క భవంతిలో కాపురం వున్న గొడారిమిత్రోహ, వార్థి చెడ్డీతొడుక్కుని, అర్సెనీయ్ యింటికి పరుగెత్తుకెళ్లి మంచుపూతతో నిండున్న కిటికీ దగ్గర పెద్ద గొడవ చేశాడు.

''లేవయ్యా, లేలే! గడ్డివాములు తగలెడి పోతున్నాయి. మంటలు— మంటలు—!''

అర్సెనేయ్ ఆపాళంగా చెంగున లేచిపోయి దుస్తులు వేసుకోకుండానే రాత్రి జుబ్బాతోనే పోర్చి లోకి వచ్చి, చెర్రీ చెట్లకొమ్మల సందుల్లోంచి, చూసి, పళ్ల బిగించి, పళ్లసందుల్లోంచి నోరారా ఒక్కతిట్టు తిట్టాడు. దిబ్బ వెనకాల నీలిరంగు మంచు షోక్‌కి యెగువను, గాలికి రేగుతున్న రక్త వర్ణపు స్తంభం చంద్రుణ్ణి అందుకుందుకు యెగురుతూంది. ఆర్త్యోమ్‌తాత గోడిగని గుర్రాల సాలలోంచి తీసుకొచ్చేసి, దానికి కళ్లెం తొడిగి, రొజు కుంటూ, బోజ్జా, తనూ ఎగిరి, దాని యెముకల వీపు మీద కూచుని, ఒక కాలిని జాగ్రత్తగా యిటు పక్కకి మళ్లించుకుని, గుర్రాన్ని కదం తొక్కించి మంటలు లేస్తున్న చోటుకి వెళ్లాడు. తను వెళ్లి పోయేముందు పోర్చి మెట్లదగ్గర అర్సెనీయ్‌ని కేకేసి,

''గిట్టక చేసిన పని యిది! నా యెరుపు మచ్చల గుర్రం— పశువులు— అన్నీ యిహ మేత లేక చావ్వలిసిందే! గుర్రాలకి తోకలు ఎగొట్టి కబేళాకి పంపించేయ్!''

* * *

మంటలు లేస్తున్న చోటుకి తెల్లవారగానే వెళ్ళాడు అర్సెనీయ్. పొగలు లేస్తున్న బూడిద పోగులు చుట్టూ వున్న దున్నిననేల ఆఖరి కక్కుతూంది. పచ్చని ధాన్యపు మొలకలు తలెత్తి ధైర్యంగా పైకి చూస్తున్నాయి.

అర్సెనీయ్ నేలమీద కూర్చుని, నాలుగు చెరగులా చూశాడు. ఇనపమేకులు తాపడం చేసిన ఇంగ్లీషు బూట్లజాడలు, చమటోడుతున్న భూమి మీదున్న మంచుబురదలో కనబడ్డాయి. మేకు బుర్రల వొత్తిడికి పడిన కళ్లాలు నల్లగా, అమ్మ వారి మచ్చల్లా కావొచ్చాయి. అర్సెనీయ్ ఓ సిగరెట్టు వెలిగించి, స్టెప్ మైదానంలోకి త్రొటుకుంటూ వలయాలు మాదిరిగా వెళ్తున్న అడుగుల జాడకేసి అలా చూసి, లేచి మంచుని, ఆ జాడల వెంటే కచాలోకవ దిశగా కొంత దూరం వెళ్లాడు. కొంత దూరంలో వంకరటింకర జాడలు మళ్లీ ఒక తీరులో వెళ్లడం కనబడింది. గడ్డకట్టుకుపోయిన ఒక మడుగుమీద జారుతూన్నప్పుడు, వొక అడుగు మంచుపెచ్చును బర్రున గీసుకుంది. యేదో అడవిజంతువు యొక్క జాడ వెంట పడినట్టు ఆ మనిషి జాడ వెంట పడ్డాడు— మౌనంగా— రహస్యం పసిగట్టేశాననే నమ్మకంతో అర్సెనీయ్.

చిట్టచివరకి, కళ్లం అంచు దాటిన తరువాత అలెక్సాండ్రే యింటికున్న కంచెదగ్గర మాయమైపోయాయి అడుగుజాడలు. -- అర్సెనీయ్ నిట్టూర్చాడు. తన భుజం మీదున్న తుపాకీని— తన తండ్రి పాత తుపాకీని— యీభుజాన్నుంచి ఆ భుజానికి మార్చు కున్నాడు. మార్చుకుని సమిష్టిక్షేత్రానికి మళ్లుతున్న రోడ్డంట నడిచాడు.

* * *

జారుజారుగా వున్న శిశువు శరీరాన్ని మంత్రసాని టపీ, టపీ, చేత్తో చరిచి, చేతులు టబ్బులో కడుక్కుని అడ్డుతెరమీద నుంచి కేకేసింది.

''ఇదిగో, అర్సెనీయ్ విను— సమిష్టిక్షేత్రానికి ఓ అబ్బాయిని బహుమతి చేసిందయ్యా యిఖిడ. వీణ్ణి జ్ఞానస్నానానికి పంపించవు కదా?''

పువ్వుల అద్దకం నూలు తెరని అర్సెనీయ్, మౌనంగా పక్కకి వొసిలించి చూశాడు. నెత్తురుతో తడిసిన కప్పుకునే దుప్పటి కిందనుండి ద్వేషంతో నిండిన అన్నా నీలిరంగు కళ్ళు అతనికేసి చూస్తున్నాయి. కన్నీటిని మింగి ఆమె బుస్సుమంది.

''ఫో, యిక్కడినుంచి ఫో, నిన్ను చూస్తే నాకసహ్యం వేస్తూంది. నీ ముఖం యిక చూడదల్చుకోలేదు.''

ఆమె గోడవయిపు తిరిగిపోయి భళ్ళున యేడ్చింది.

సాఫీగా దిమిశా చేసిన రోడ్డులా వుండేది జీవితం, మరి యిప్పడేమోను. ఇప్పుడతని గొంతులో వుప్పు గడ్డ వొహటి అడ్డుకుంది. పెద్ద బెంగవొహటి అతని గొంతుని తోడేలు కోరలతో కొరికేస్తోంది.

ఇది జరిగిన రెండ్రోజుల తరువాత, యింకా మిగిలిన గంటెల్ని నూర్పించడానికని ధాన్యపు కొట్లోకి వెళ్ళాడు అర్సెనీయ్. నూర్పిడి యంత్రం మోటారు వొకంతట పనిచేసింది కాదు. సాయంత్రం వరకు దానితో తంటాలు పడ్డంతోనే సరిపోయింది. చిట్టచివరికి అది భాగ్గై పని చేయడం మొదలెట్టేసరికి మునిచీకటి మొదలైంది. వల్లని పాప్లారు చెట్ల వెనకాల రాత్రి, చీకట్లు కమ్ముతూంది.

''అర్సెనెయ్ ఆండ్రెయెవిచ్! ఒక్కసారిలావస్తావా!''

అర్సెనెయ్ బయటకెళ్ళాడు. బల్లచెక్కలతో పెట్టిన గోడవెనకాల అన్నా శాలువ కప్పుకొని వుంది.

''అన్నా! యేం, పిలిచావ్?''

అన్నా గొంతుక ఆదేమిటో వెలుగు రాసినట్టుగాను, కొత్తగాను వినబడింది. ఆ గొంతుక తన భార్యదే అని అతను పోల్చుకోలేకపోయాడు.

''నీకు పుణ్యముండేను. క్రీస్తుపేరు చెప్పి, దేముడి పేరు చెప్పి, నిన్ను బతిమాలు కొంటున్నాను. నా మొగుడిదగ్గరకి వెళ్లిపోనీయ్, నన్ను! నిన్ను బతిమాలుకుంటున్నాను. నన్ను రమ్మని పిలుస్తున్నాడు. పిల్లాణ్ణి

తలనొప్పి లెన్నెన్నో



చికిత్స ఒకటి!

అనాసిన్

దీన్లో బాధనివారణశక్తి ఎక్కువగా ఉంది

వెంటనే ఉపశమనం యివ్వడం కోసం అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధానివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుం నొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటికోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన ఫాయిల్ ప్యాకింగ్‌లో.

అనాసిన్

భారతదేశపు నం.1 నొప్పిని నివారించే ఔషధం

* Licensed user of T.M.: Geoffrey Manners & Co. Ltd.

GM-2-84 TL


చదవండి ఆంధ్రజ్యోతి చదివించండి

తీసుకుని తనదగ్గర కొచ్చేయమంటున్నాడు. మరి, అర్సెనీయ్ ఆంద్రెయెవిచ్! నా మీద దయుంచి, నన్ను మాత్రం ఆపకు! ఏమైనా సరే— నేనెలాగా వెళ్లదలచు కున్నాను. నా మీద నీ కు యెలాగా మనసులేదులే!"

"మొదట పాలియ్యి పిల్లాడికి... తరువాత వెళ్ళు. నీ కిష్టం వుంటే నిన్నేం బలవంతపెట్టను. నిన్ను, నేను... ఐతే, నాపాటే, పిల్లాణ్ణి మాత్రం నీకివ్వను. సోవియట్ ప్రభుత్వం కోసం నాల్గేళ్ళు యుద్ధం చేశాను. నా వొంటి నిండా గాయాలు తగిలాయి. మరి నీ మొగుడో... వాడు కేడెట్టు (సోవియట్ వ్యతి రేకులు) వ్రాంగెల్ సైన్యం నుంచి వచ్చాడు. నీ మొగుడి దగ్గర నాకొడుకు పెరిగితే వాడికీ కమత గాడిగతే పడుతుంది, నాకదిష్టంలేదు."

అర్సెనీయ్‌ని సమీపించింది అన్న. ఆమె శ్వాస అర్సెనీయ్ మొహానికి తగిలింది.

"కొడుకుని యివ్వవా?"
"ఇవ్వను."
"ఇవ్వవా?"

అర్సెనెయ్ వొళ్లు మండిపోయింది. అన్నతో కలిసి కాపురం చేసినన్నాళ్లకి— అన్నని చూసి— తన పిడికిలి బిగించడం యిదే మొదటిసారి. తీసి, ఆమె మొహమ్మీద రెండు కళ్లమధ్యన ఒక్క గుద్దు గుద్దాలనిపించింది అర్సెనెయ్‌కి. కాని, తమాయించుకుని, గాద్గదికంగా అన్నాడు.
"ఖబడ్దార్! అన్నా"

* * *

రాత్రి భోజనం అయింతరువాత అన్న, పిల్లాడికి పాలిచ్చింది. పాలివ్వడం అయ్యాక శాలువా కప్పుకొని వీధిలోకి వెళ్లిపోయింది. ఎంత సేపయిందోకాని అన్నా యింటికి రాలేదు. అర్సెనెయ్ యింటి ముందు బెంచీ మీద నడుం వొంచుకుని పిల్లడి బట్టలకి మాసిక లేస్తున్నాడు. తలుపు కిర్రుమనడం విన బడింది. వెనక్కి తిరిగి చూడకపోయినా, అడుగుల చప్పుడు పట్టి లోపలికెళ్లిపోయింది అన్నా అని పోల్చుకున్నాడు. అన్నా ఉయ్యాల దగ్గరకెళ్లింది. పిల్లడి బట్టలు మార్చింది. మాట మంతీ లేకుండా మంచం మీదకెళ్లిపడుకుంది. అర్సెనెయ్ కూడ మంచం మీదకెళ్లి పడుకున్నాడు. అర్సెనెయ్‌కి నిద్ర పట్టలేదు. ఇటూ అటూ దొర్లి, పెళ్లాం వుండుండి ఊపిరి తీయడం, తన గుండె చివుక్కు చివుక్కు కొట్టుకోవడం విన్నాడు. అర్ధరాత్రి అయ్యేటప్పటికి అతనికి నిద్ర పట్టేసింది. యింతా అంతా నిద్రకాదు— కుంభకర్ణుడి నిద్రే. తొలికోడి కూతతో, అన్న మంచం మీదనుంచి చడీ చప్పుడు లేకుండా పిల్లిలా జారిపోవడమూ, దీపం వెలిగించ కుండా చీకట్లోనే బట్టలు వేసుకోవడమూ, పిల్లడికి రుమాలు చుట్టేసి, కిర్రుని చప్పుడు చేయకుండా తలుపులు మూసేసి, పైకెళ్లి పోవడమూ అతనికి విన బడనే వినబడలేదు.

* * *

అలెక్సాండ్రే దగ్గరికి అన్నా వెళ్లి అప్పుడే నెల అయిపోయింది. రెండో నెలనడుస్తోంది. మొదట్లో ఆమెకి భయం భయంగా వున్నా ఆనందంగా వుండేది. నెనకటి రోజుల్లో హాయిగా, స్వేచ్ఛగా సమిష్టిక్షేత్రంలో గడిపిన రోజులు తలచుకుని అప్పుడప్పుడు రెండోకంటి వాడికి తెలియకుండా వ్యసన పడుతూ, కంటతడి పెట్టుకునేది. అప్పుడు సమిష్టి క్షేత్రంలో ఎంతో హాయిగా స్వేచ్ఛగా వుండేది బతుకు. ఇప్పుడో— ముసలి మావ గారి తిట్లే ఎంత సేపూనూ...

"గుడిసేటి ముండని తీసుకొచ్చి పెట్టాడు యింట్లో. మా గుడిసెలో యేవాడూ యెరగం, యీ కమ్యూనీ కంపు. ఏ రంకు మొగుడికో పుట్టిన వంటి వెధవను తీసుకొచ్చి, ఎంగిలి మెతుకుల కోసం యీ పంచన చేరింది. నేనైతే ముండని తగిలేసి వుందును!"

మొదటి రోజుల్లో మాత్రం అలెక్సాండ్రే మంచి ఆపేక్షతో చూశాడు అన్నని. ఆ తరువాత ఆ అలనా, పాలనా రోజులు పోయి, వాటి బదులు యిహ తన శక్తికి మించిన బానిస చాకిరీ రోజులొచ్చాయి. పొలం పనులన్నీ మొగుడు అన్నకి అప్పజెప్పేసి, వూరి చివర కాపుసారా బట్టీ పెట్టుకున్న మనిషి, బూష్కా దగ్గర తరుచుగా చేరి, రోజంతా ఆమెతోనే కాలక్షేపం చేసే వాడు. అక్కడి మంచి తప్పతాగి యింటికొచ్చి, యింటి గోడలమీద, నేలమీద కక్కి నానాగలీజు చేసేవాడు. పొద్దుపొడిచే వరకూ అలా బెంచీ మీద కూర్చునే దొర్లేవాడు. టోపీని తలకాయ వెనక్కి తోసేసి, సారా బాగా యెక్కించి, బ్రేవుమని తేన్చి, ఆత్మ సంతృప్తితో మీసాలు మెలేసి అనేవాడు:

"అన్నా, యేమిటని నీ వూహ? 'ఓ' అంటే 'న' రాదు. వొట్టి మొద్దువి. అజ్ఞానురాలివి. ప్రపంచం చూశాం మేం. పై దేశాలు వెళ్లాం. అక్కడి ఆచారాలూ, మర్యాదలూ, ఎరుగుదుం! అలాంటివాళ్లం. మా యింట్లో మసలడానికి తగిన ఆడదాని నేనా నువ్వు! తేనుపొచ్చింది. క్షమించు. నేనంటే మా జనరల్ కూతురు పడి చచ్చేది. చిన్న చిటికె వేస్తే వాతో వచ్చేసేది— అనేక సార్లు మేం, ఆఫీసర్లం- అవన్నీ చెప్పి— యేం — కార్యం— చెబితే నీకు అర్థమవుతుందా యేడుస్తుందా! ఈ ఎర్రసైన్యపు వెధవలు విదేశాల్లో తటస్థపడి వుంటేనో, అక్కడున్నారు అద్భుతమైన మనుష్యులు...."

ఆ బెంచీ మీదే అలా పడుకుని నిద్రపోయేవాడు.

తెల్లవారుఝామున లేచి గొంతుక చించుకుని అరచేవాడు.

"ఓసేయి, నా కాళ్లనున్న బూటు జోళ్లు విప్పు. ఓసేవ్ ముండా, నువ్వెప్పటికేనా నా కాళ్లదగ్గిర పడుండాలి. నిన్నూ నీ పసికందు వెధవనీ నేను పోషిస్తున్నానాయెను. ఏమిటా వెధవ సణుగుడు, కొరడా రుచి చూస్తానంటున్నావా? జాగ్రత్త నాలుగు వొడ్డించేగలను."

* * *

కరిగిన మంచుతో నేల బురదగా, ఆకాశం అంతా

## శ్రీ శ్రీ ప్రాసక్రీడలకు అనుకరణలు

చెమటపిండి శ్రమించే
శ్రామిక జనవ్యధలు
శ్రమదోచే సర్దారు
లకవే మంచి కథలు.

బీదసాద రైతులకు
బ్యాంకులిచ్చె అప్పులు
ఎప్పటికీ తీరక అవి
తెచ్చెను తలనొప్పులు

చట్టంతో చీడ్లాట
బహునేరం సుమండీ!
లక్షలు కావాలంటే
భాగ్యలక్ష్మి కొనండీ!

నేతలు చేసేవన్నీ
నమ్మరాని బాసలు
అయినా ఈ పాలితులు
వీడరు తమ ఆశలు.

దేశాన్ని దోచేందుకు
ఖాదీ వస్త్రాలు
వాటిని రక్షించేందుకు
ఖాకీ అస్త్రాలు.

ఫాసిజాన్ని తరిమికొట్టు
ప్రగతి కది తొలిమెట్టు
శ్రామికజన సమకట్టు
సోషలిజం తుదిమెట్టు.

తగలబడక తప్పవు
తాత్కాలిక సమస్యలు
తిరగబడక తప్పరు
తిండిలేని మనుషులు.

ప్రాసక్రీడ లిమరుక్కులు
పసందైన విందు
ఛందస్సుని ఛేదించుట
సిరిసిరికే చెందు.

బ్రెయిన్‌లోని ట్రెయిన్‌లో
గన్ పేలిన ధ్వని
"నువ్వే నేన"న్నాడు
నవ్య కవితా ముని.

కుళ్ళిన ఈ సమాజాన్ని
కలంతో కడిగినావ్
సర్కారనే కుక్క కరచి
అసువులు కోల్పోయినావ్.

రాబోయే కాలంలో
రాచకొండ రచనలు
బూర్జువాల వీపులపై
రాచపుండు సలుపులు.

—రమణ

మబ్బులు ఆవరించి చీకటిగా వున్న ఫిబ్రవరీ రోజున పంచాయతీ గుమస్తా అలెక్సాండ్రే గుడిసె కిటికీ తట్టి:

"ఇంటి యజమాని వున్నాడా?" అని అడిగేడు.

"ఆ— లోపలికి రా!"

బంగ్రటోతు లోపలి కొచ్చి, కుక్కలు బాగా కొరికేసిన వంకర్రటమ కవాతు పెట్టెమీద పెట్టి, జేబులో మంచి జిడ్డు మరకలతో నిండిన కాగితం వొహటి తన అంగరకా లోపలి జేబులోంచి తీసి, దాన్ని బల్లమీద పరచి చేత్తో సాపు చేశాడు.

"పంచాయతీ సమితి మీటింగుకి మీరు వెంటనే హాజరవాలి. మీరు దీనిమీద సంతకాలు పెట్టి నాకివ్వండి. మీ పూర్తి పేర్లతో సహా, జరూరు చేవ్రాలు చెయ్యాలి."

అన్న బల్లదగ్గర కొచ్చి, నోటీసులో సంతకం చేసింది. మొగుడు ఆశ్చర్యంతో కనుబొమలు యెగరేశాడు; నోరు యెండిపోయింది. గుండెలార్చుకుపోయాయి. మొహం వాడిపోయింది.

"రాతకోతలెప్పుడు నేర్చుకున్నావ్ !"

"సమిష్టిక్షేత్రంలో!"

అలెక్సాండ్రే యేమీ మాట్లాడలేదు. గుమస్తా వెంట వెళ్లి, అతను వీధిలోకి వెళ్లిపోగానే తలుపు మూసేసి కరకుగా అడిగాడు.

"సోవియట్లు వాళ్లు యేమి అవాకులూ, చవాకులూ అరుస్తారో వెళ్లి వింటాను. నువ్వు మాత్రం పశువుల్ని జాగ్రత్తగా చూస్తూ వుండు అన్న. ఇదిగో యిపుడే చెబుతున్నాను. గంటె చొప్పున వాటిని తిన నిచ్చావో— నీ మొహం బద్దలైందే అనుకో. నా చేతికి బాగా అలవాటయి పోయింది. ఇంకా రెగ్నోల్లుంది. అప్పుడే గడ్డి వాములంతా వాటికి పెట్టేశావు!"

## ప్రవాసి తెలుగు సోదరులకు ఒక పాట

ఎక్కడెక్కడెక్కడున్న తెలుగు సోదరా,
ఒక్కతెలుగుపాట గొంతులెన్నో కలియపాడరా ::ఎక్క::
ధిక్కరించి నిరంకుశత దేశహద్దులు దాటి,
దిక్కులెల్ల పిక్కటిల్ల శకారంభము చాటి,
జాతి ఆంధ్రత్వము ధాటి భరతధాత్రి కోట గట్టి
తెలుగు ప్రతిష్ఠ నెలకోల్పితి భళిభళి సెబాసురా ::ఎక్క::

ముత్తాత విశ్వామిత్రుడా పస్తం బుడెవరి తాత,
సిద్ధనాగార్జును డెవరిజ్ఞాన దాతరా,
కడలి అంచులధిగమించి, జ్ఞానసంపదలను పంచి
ఎవరి నౌకలు వాణిజ్యసిరుల మించెరా ::ఎక్క::
వివిధ దేశనివాసాల చెలగు తెలుగు తెలుగు యువత ఘనత,
విశ్వకళాసదస్సులకు వెలుగు తెలుగు మాటరా,
ఖండాతర వాద్యముల మ్రోగు తెలుగు రాగఝుంఝు
దేశాంతర కంఠాల తెల్గు పాట తేటరా ::ఎక్క::

(12-8-'84వ తేదీ-ఇంగ్లాండ్‌లోని బర్మింగ్‌హాంలో మిడలాండ్ ఆర్ట్ కాంప్లెక్సులో
హెక్సగన్ థియేటర్‌లో 3-30 గంలకు ఏర్పాటయిన "రజనీ సంగీత విభావరి" సభాకార్యక్రమంలో ఈ పాట రజని పాడినపుడు ప్రవాసి తెలుగు సోదరులు కొందరు అప్పటి కప్పుడు రజనితో గొంతు కలిపి పాడారు. ఆ సభలో రజని కూర్చిన సంగీతపు రికార్డులలో 30,40 గేయాలు దాకా పాడిన తెలుగు ప్రవాసి సోదరి టంగుటూరి సూర్యకుమారీ, ఆమె భర్త హారాల్డ్ ఎల్విన్ కూడా గౌరవ అతిథులుగా వచ్చారు.'రజనీ సంగీత విభావరి' బర్మింగ్‌హాంలో-తెలుగు క్లబ్ (యు.కె.) బర్మింగ్‌హాంవారి ఆధ్వర్యములో ఏర్పాటయింది. కన్వీనర్ డా.బాబురావు చాపరాల.)

— రజని

ఫరీ జుబ్బా తొడుక్కుని రొజుకుంటూ గుండీలు పెట్టుకుని నల్లగా తుప్పలాంటి కనుబొమలు కింద నుంచి నెదుతున్న అతని చూపులు అంతులేని పేరాశతో నిండున్నాయి. పొయ్యి గూటిని అంటి పెట్టుకుని నించున్న అన్న, పెనిమిటి దగ్గరికి పక్కగా పక్కగా జరిగి అంది.

"సేన్య! నేను కూడా మీటింగుకి వద్దునా!"
"ఎక్కడికి"
"మీటింగుకి"
'ఎందుకని?"
"అక్కడ మీటింగు అంతా వినడానికి?"

అలెక్సాండ్రే బుగ్గలు యెర్రగా జేవురించాయి. పెదవుల కొనలు గజగజ వణికాయి. కుడిచేయి లేచి, గోడని తాకి, మంచం దగ్గరున్న గోడకి తగిలించున్న కొరడాను అందుకుంది.

"ఊరకుక్క ముండా, యేమి పేల్తున్నావ్. నీ మొగుడుని నలుగురు ముందర తలెత్తుకు తిరగ నియ్యవా? ఆ కమ్యూనిష్టు భావాలు నీ బుర్రలో నుంచి యింకా పోలేదూ!" అన్నాడు. అలెక్సాండ్రే పళ్లుకొరుకుతూ అలా అని పిడికిలి బిగించి, అన్న దగ్గరకొచ్చి, మొహం మీద మొహం పెట్టి, " అరే, నీయమ్మ! మళ్లీ సోవియట్ మాట అన్నావో చూసుకో."

"సేన్య! మీటింగుకు ఆడాళ్ళందరూ వెళుతున్నారిప్పుడు!"
"నోర్ముయి లంజా! యీ వెధవ్వేషాలు సాగవు నా దగ్గర! మొగుడు లేని ముండా. గుడ్డిప్పుకు తిరిగే గుడిసేటి ముండ వెళ్తుంది మీటింగుకి. గొప్ప ఆలోచన పుట్టింది బుర్రలో— మీటింగుకి వెళ్తుందిట మీటింగుకి—"

అన్నా గుండెల్లో ఆ మాటలు ములుకుల్లా గుచ్చుకున్నాయి. మనసు మహా నొచ్చుకుంది. మొహంలో నెత్తురులేదు. వణికి పోతున్నరాపు గొంతుకతో అంది అన్నా.

"నన్ను మనిషి కింద లెక్కకట్టవా?"
"గోడిగ గుఱ్ఱిమూ కాదు, ఆడది మనిషే కాదు."
"కాని సమిష్టిక్షేత్రంలో మాత్రం...
"నీకూ నీ రంకు మొగుడి కొడుక్కీ తిండి పెడుతున్నది సమిష్టిక్షేత్రం కాదు... నేను... గుది బండలా తయారయ్యావు నాకు— అందుకు నేను చెప్పినట్టు వినాలి నువ్వు. తెలిసిందా?" అని అరిచాడు అలెక్సాండ్రే.

తన బుగ్గలు మరింత పాలిపోయినట్టూ నెత్తురు ఉరకలతోనూ పరుగులతోనూ గుండెల్లోకి పరుగెడుతున్నట్టూ, రక్తనాళాల్లో నెత్తురు మరిగిపోతున్నట్టూ అనిపించింది, అన్నకి. పళ్లు బిగించి పళ్లసందు నుంచి అంది.

"నీ దగ్గరకి రమ్మని బతిమాలావు! నన్ను అనిస్తాను, ఇనిస్తాను, నిన్ను ఆరించి పాలిస్తాను అని నమ్మించావు. ఆ మాటలు యెక్కడికి పోయాయో!"

"వున్నాయ్, యిక్కడే," అంటూ గట్టిగా అరిచి పిడికిలి బిగించి, గుండెల మీద తీసి పెట్టి ఒక్క గుద్దువేశాడు.

అన్న కుప్పకూలిపోయి కెవ్వున అరచింది. మొగుడి చెయ్యి పట్టుకోబోయింది. కాని అతగాడు బండ బూతులు అరుస్తూ, ఆమె జుట్టుపట్టుకుని కడుపు మీద బూటు కాలితో శక్తి కొద్దీ నాలుగు తాపులు తన్నాడు. అన్న దభీమని కిందపడి పోయింది. ఊపిరి సలపక వూరికే రొజుకుంటూ, నోరు తెరచి శ్వాస పీల్చుకుంది. గుండె రాయి చేసుకుని, దెబ్బల వల్ల కలిగిన మొద్దు బాధను భరించింది.

ఉల్లిపొరలాంటి సన్నని పొగమంచు తెరలో నుంచి అవుతున్నట్టు ఎర్రగా జేవురించి అష్ట వంకర్లూ తిరిగి పోయిన పెనిమిటి మొహం తన మీద వొంగి వుండడం ఆమెకి అవుపడింది.


"ఇదిగో, యిదో దెబ్బ, మరో దెబ్బ, ఇంకా చాల్దా! ఇంకా కావాలా?" అని "లంజా ముండా, ఇహ మరో పాట పాడతావే దీంతో! ఊ దీంతో, ఊ దీంతో!"

చలనం లేకుండా చుట్టుకు పోయున్న పెళ్లాం వొంటి మీద, తను బాదుతూన్న ఒక్కొక్కదెబ్బ తోనూ, అతనికి కోపం మరింత జోరుగా మండి పోయింది. బాగా దెబ్బలు తగలాలనే ఉద్దేశంతోనే కొట్టడం మొదలెట్టాడు.

బూటు కాళ్ల డొక్కలోకీ, రొమ్ముల్లోకీ, చేతులు మూసుకుని కాపాడుకుంటున్న మొహం లోకీ గుచ్చుకుపోయేటట్టు కుమ్మేయసాగాడు.

తన లాల్చీ చెమటతో తడిసిపోయి, తన కాళ్లు యికి అలిసి పోయి తేలిపోయే వరకూ అలా కొడుతూనే వున్నాడు. ఆ తరువాత బుర్ర మీద టోపీ నొక్కేసుకుని కాండ్రించి వుమ్మి, యింటి తలుపు ధభీలున మూసేసి బైట కెళ్లిపోయాడు.

వీధిలో కెళ్లి గేటు దగ్గర ఆగిపోయాడు. మళ్లీ యేమి ఆలోచించుకున్నాడో మరి, పొరుగువాళ్ల దడిపడి




పోయుంటే దాంట్లోనుంచి దూరి సారాకాచే మనిషి లూష్కా యింటికిపోయాడు.

సాయంత్రం వరకు అన్న అలా కిందపడిపోయుంది. పండె చీకటి పడుతూండగా ముసలాడు, మామగారు యింటికొచ్చి, ముందుగదిలో పడున్న అన్నని కాలుతో త్రోసి గుర్రుమన్నాడు.

"ఊ, లేచి మంచో... నాకు తెలుసునే నీ వేషాలూ, టక్కరి టమారాలూను... మొగుడు వూరికే ఆ చిటికెన వేలుతో ముట్టుకుంటే చాలు కిందపడిపోతుంది. పరుగెత్తుకెళ్లి గ్రామ సోవియట్ యెదుట. ఫిర్యాదు చెయ్యవే! లేవవా యేమిటి? నువ్వులే. గొడ్లు కాయక పోతే మొగాడు కాస్తాడను కున్నావా! నీ బదులు కంబారుని పెట్టుకో మంటావు కాబోలు?"

అంటూ తిడుతూ, మట్టినేల మీద తొట్రు కుంటూ వంటగదిలో కెళ్లాడు.

"ఇదెక్కడ దాపురించిందో కాని, తిండికి తిమ్మ రాజు, పనికి పోతరాజు, ఫీ! మనిషికి మానాభిమానా లుండాలి. అంతే కాని, మొహం మీద వూస్తే అది దేముడు కురిపించిన పుష్ప వర్షం, అని తుడిచేసుకుంటే యింకేమి మనిషి!"

ముసలాడు కోటు తీసుకుని గొడ్లను తోలుకు రావడానికి పోయాడు. ఉయ్యాలలో పడుకున్న వంటి పిల్లాడు నిద్రలోంచి లేచి యేడవడం మొదలెట్టాడు. అన్నకి స్పృహ వచ్చింది. మెల్లిగా మోకాళ్ల మీద లేచింది. వాచి పోయిన మూతిలో నుంచి యింకా శ్లేష్మమూ నెత్తురూ కారుతూంది. ఎంతో కష్టంమీద పెదవులు కదుపుతూ...

"అయ్యో, నాయనా! నీకన్నీ కరువైపోయాయిరా! నా తండ్రీ!" అంటూ యేడ్చింది. కచాలోవ్క వెనకాల దిబ్బమీద మంచు కరిగి నేల బోడిగా అవుపించుతూన్న చోట చీకటి యెదురేగి రాత్రిని పలకరించింది.

పెళుసుగా కన్నాలు పడి వున్న మంచు దూరాన్నుంచి దీపాల వెలుగును ప్రతిబింబించుతూంది. దిబ్బల మీద నుంచి కచలోవ్క గ్రామంలో కిటికీల అద్దాలు పసుప్పచ్చని ముక్కల్లా అక్కడక్కడ మెరుస్తున్నాయి. నిప్పులు రాజుకుంటున్న పిడకలు ఘాటుగా వొగరుగా వాసనని, గాలి రోడ్డు మీదకి తరువుతోంది.

రాత్రి భోజనం వేళకి అలెక్సాండ్రే యింటికి వచ్చాడు. రాగానే మంచం మీదకి వెళ్లి పడుకుని బొంగురు గొంతుకతో కేకేశాడు "అన్నా... నా బూట్లు విప్పు" అంటూ శ్లేష్మమూ, ఉమ్మీ, తలగడా మీద కారుతున్నా గుర్రుపెట్టి నిద్రపోయాడు.

పొయ్యిగూడెక్కి పడుకున్న మామగారికి గాఢ నిద్ర పట్టేవరకూ అన్న అక్కడే వుంది. తర్వాత మాత్రం వంటి పిల్లాడ్ని యెత్తుకుని యింట్లో నుంచి పరుగుతో పారిపోయింది. పరుగెత్తి పరుగెత్తి ఒక నిమిషం ఆగింది. గుండె దడదడ కొట్టు కుంటూనే వుంది. కచలోవ్క పైన రాత్రి చీకట్లు అలుముకుంటున్నాయి. ఇళ్ల కప్పుల నుంచి నీళ్ల బొట్లు కారుతున్నాయి. పేడకుప్పల నుంచి ఒగరు వాసనతో ఆవిరి పొగలు పైకి లేస్తున్నాయి. కాలి కింద మంచు తడిగా బురదగా వుంది. వంటి పిల్లాణ్ణి గుండెలకి ఒత్తుకుని అడ్డసందుల్లోనుంచి తొట్రు కుంటూ నడిచి కచలోవ్క చెరువుగట్టు వరకూ నడిచింది. చెరువు నీటి మీద గడ్డకట్టిన మంచు నీలిరంగుతో మకిలి మకిలిగా వుంది. చెరువు అంచున పలచగా మొలచిన రెల్లు గడ్డి గాలికి రెపరెపలాడుతూ తమకుచ్చు తల్లిని అన్న కేసి విరగబాటుతో ఆడించాయి.

బాధలు

చెప్పుకుంటే లోకువ
చెప్పకుంటె ముక్కువ
తప్పుని ఒప్పుకుంటే పిరికివాడ్ని
ఒప్పకుంటే మొండివాడ్ని
మనసుంటే ఓ తంటా
అది లేదంటే నమ్మేదెవరంటా?!

—సి. హెచ్. రంగారావ్

మంచుపొరకున్న కన్నం దగ్గరకెళ్లింది అన్న. నల్లని నీటి మీద సన్నని మంచుపొర విస్తరించుంది. కన్నం పక్కనే వుంది— తవ్వి తీసిన మన్ను గడ్డకట్టి పోయిన ఆవుపేడా కలిసి పూడ్చిపెట్టిన పోగు.

వంటి పిల్లాణ్ణి గాఢంగా గుండెలకి హత్తుకుని నల్లగా తెరుచుకున్న బిలం నోటిలోకి చూసింది, అన్న. బిలం అంచుదగ్గర మోకాళ్ల మీదకూచుంది. కాని తటాలున శాలువా చుట్టలోంచి వంటి పిల్లాడి యేడ్పు బోలుగా వినబడింది. సన్నని సిగ్గు వెల్లువ, అన్న మొహాన్ని ముంచెత్తింది. ఆమె చెంగున లేచి ఇహ వెనక్కి తిరిగి చూడకుండా సమిష్టి క్షేత్రం దిశగా పరుగెత్తింది.

అదిగో, మొద్దుగా చిత్రికపట్టే చలికాలానికి పచ్చబడిన గేటూ షెడ్డులో నుంచి వినవస్తున్నట్టు తనకి సుపరిచితమైన, ప్రియతమమూ అయిన డైనమో బస్సు చప్పుడూనూ.

ఊగిపోతూ, తూగిపోతూ అన్న పోర్చి మెట్లు యెక్కింది. వసారా తలుపు తెరవగా అది కిర్రుమంది. తన అడుగుల చప్పుడు కంటె గట్టిగా వినవొచ్చాయి. తన గుండె దడదడ. ఎడమ చేతివైపు మూసిన గుమ్మం, తలుపు కొట్టింది. నిశ్శబ్దం. మరో సారి తలుపు గట్టిగా కొట్టింది. ఎవరో తలుపు దగ్గర కొచ్చారు. తలుపు తెరిచారు. చెమ్మగిలిన కళ్లతో చూసింది, అన్న, పచ్చబడి పోయి యెండిపోయిన అర్సెనెయ్ మొహంలోకి.

నిస్సత్తువతో గుమ్మంలో కూలబడిపోయింది. ఆమెని అర్సెనెయ్ చేతుల్తో యెత్తుకుని మంచం మీద పడుకోబెట్టి బూర్నీస కప్పాడు. వంటి పిల్లడికి చుట్ట బెట్టిన గుడ్డలు తీసేసి, రెణ్ణెల్ల అన్నా పిల్లాణ్ణి వుయ్యాల్లో పడుకోబెట్టాడు. వంటింట్లోకి పరుగెత్తికెళ్లి, మరగ బెట్టిన పాలు పట్టుకొచ్చాడు. కొడుకు బొద్దుపాదాలని, కన్నీళ్లతో తడిసిన అమ్మా మొహాన్ని ముద్దుపెట్టుకుని అన్నాడు:

"ఇందుకనే నీ వెంట పడలేదు నేను. నువ్వు సమిష్టిక్షేత్రానికి తప్పకుండా తిరిగి వచ్చి తీరుతావని నేనెరుగుదును."

(సమాప్తం)